www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా..

బుధవారం
28-10-2026

RNI No : TGTEL/25/A1676

సంపుటి : 02 | సంచిక : 103 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ
CMD



# తెలంగాణలో 365 కరువు మండలాలు

## తీవ్ర కరువు ప్రభావంలో 111 మండలాలు

## మరో 254 మండలాల్లో మోస్తరు కరువు పరిస్థితులు

## అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం

- కరువు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలి
- కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారిక ఉత్తర్వులు

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో కరవు ప్రభావిత ప్రాంతాలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. 2026 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలో 365 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో 111 మండలాలు తీవ్ర కరువు ప్రభావంలో ఉండగా, మరో 254 మండలాల్లో మోస్తరు కరువు పరిస్థితులు ఉన్నట్లు గుర్తించింది. ఈ మేరకు రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్ II) శాఖ జీఓ ఎంఎస్ నం.3ను జారీ చేసింది. కరువు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

### వర్షా భావం.. తగ్గిన సాగు విస్తీర్ణం..

రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల కాలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, దీర్ఘకాలిక పొడి వాతావరణం, నేలలో తేమ తగ్గడం వంటి అంశాల ఆధారంగా ప్రభుత్వం కరువు మండలాలను గుర్తించింది. 2026 జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు రాష్ట్రంలో 615.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణంగా ఈ కాలంలో 740.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 17 శాతం లోటు ఏర్పడినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ప్రభావం సాగు విస్తీర్ణంపైనా కనిపించింది. రాష్ట్రంలో ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం 139.28 లక్షల ఎకరాల నుంచి 126.06 లక్షల ఎకరాలకు తగ్గింది. అంటే 13.22 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు విస్తీర్ణం తగ్గింది. వరి సాగు విస్తీర్ణం 69.19 లక్షల ఎకరాల నుంచి 57 లక్షల ఎకరాలకు పడిపోయింది. అంటే వరి సాగులో 18 శాతం తగ్గుదల నమోదైంది. మరోవైపు ప్రధాన, మధ్యతరహా ప్రాజెక్టుల్లో ప్రస్తుతం 179.63 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉందని.., మిగతా2లో...

## సాంకేతిక రంగంలో..

# భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

- భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
- సరికొత్త ఆవిష్కరణలను ధైర్యంగా ముందుకు తీసుకెళ్లాలి
- వాటి అభివృద్ధిలో ప్రపంచానికే నాయకత్వం వహించాలి
- నేడు ప్రపంచ సవాళ్లకు సొంతంగా పరిష్కారాలను సృష్టించే స్థాయికి ఎదిగింది



- చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకోవడంలోనూ చారిత్రక విజయం సాధించాం
- దేశీయంగా కొవిడ్ టీకాను అభివృద్ధి చేసి పెద్దఎత్తున టీకా కార్యక్రమాన్ని నిర్వహించాం
- ఇతర దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్ సరఫరా చేశాం: ప్రధాని నరేంద్ర మోడీ

2

## గ్లోబల్ సమ్మిట్ నిర్వహణతో

# ప్రపంచస్థాయికి తెలంగాణ ప్రతిష్ఠ

- సీఈవోలు, ప్రతినిధులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి
- మన విజయాలను అతిథులకు చాటిచెప్పేలా ఏర్పాట్లు చేయాలి
- హైదరాబాద్‌లో పలు చోట్ల డ్రోన్ ఆధారిత ప్రచారం చేపట్టాలి
- క్లైమేట్ చేంజ్, ఏఐ రంగాలకు సంబంధించిన ప్రముఖులను ఆహ్వానించాలి
- రాష్ట్ర సంప్రదాయాలు ప్రతిబింబించేలా గ్లోబల్ సమ్మిట్ ఆవరణలో డిజైన్లు ఉండాలి



- కాకతీయ కళా తోరణం, రామప్ప ఆలయం డిజైన్లకు ప్రాముఖ్యతను ఇవ్వాలి
- ఈ నెల 29న ఢిల్లీలో జరగనున్న కర్టెన్ రైజర్ కార్యక్రమం విజయవంతం చేయాలి
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పురోగతిపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

2




# భారీ పెట్టుబడులే లక్ష్యం

- ఇన్వెస్ట్ తెలంగాణ- గ్లోబల్ సమ్మిట్- 2026కు సన్నాహాలు ముమ్మరం చేశాం
- 50కి పైగా దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలను ఆహ్వానిస్తున్నాం
- ఈ నెల 29న న్యూఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాం
- చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లో సమ్మిట్‌పై రోడ్‌షోలు నిర్వహించాం
- రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం..
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

3



## సీఈసీ రాజీనామా చేసే వరకు మా పోరాటం ఆగదు

- దేశంలో కోట్లాది మంది ప్రజలు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు
- చాలా కాలంగా ఓట్ చోరీ అంశాన్ని లేవనెత్తుతున్నాం
- ఓట్లు చోరీ అవుతున్నాయని యావత్ దేశం అర్థం చేసుకోవడం ప్రారంభించింది
- లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ
- ఈ ప్రజా ఉద్యమాన్ని అణచివేసేందుకు మోడీ- షా కుట్ర: ఖర్గే
- దేశ ప్రజలను గొంతు నొక్కేందుకు మోదీ సర్కార్ యత్నం : కేసీ వేణుగోపాల్



2

## దేశ ప్రజలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాల్సిందే

- ఈసీపై అఫిడవిట్‌తో కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు, అబద్ధాలు పూర్తిగా బట్టబయలయ్యాయి
- ఈసీ సభ్యుల మధ్య ఎలాంటి విభేదాలు లేవు..
- ఈసీపై సుప్రీంకోర్టుకు స్పష్టంగా తెలియజేసింది
- తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు



2

## బీసీ సంక్షేమ పథకాల అమలుకు వేగం పెంచాలి

- స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- మహాత్మా జ్యోతిబా పూలే విదేశీ విద్యా నిధి పథకంలో అర్హులైన మెరిట్ విద్యార్థులకు పారదర్శకంగా నిధులు అందించాలి
- 38 ఆత్మగౌరవ భవనాల జీవోల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇంటింటా కుట్టు మిషన్ల పథకానికి సుమారు 4.80 లక్షల దరఖాస్తులు వచ్చాయి
- 1.90 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించాం
- డిసెంబర్ 9న కుట్టు మిషన్లు పంపిణీ చేసేలా టెండర్లతో పాటు ఇతర ప్రక్రియలను త్వరగా పూర్తి చేయాలి: మంత్రి పొన్నం ప్రభాకర్



2



## నా కథ నేనే చెబుతా

- త్వరలో రానున్న సోనియా గాంధీ ఆత్మకథ
- 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం
- ఇన్నేళ్లుగా ఇతరులు నా కథను చెబుతూ వచ్చారు.. ఇప్పుడు నా వంతు వచ్చింది
- ఈ పుస్తకం విడుదలయ్యాక నన్ను ప్రజలు చూసే కోణంలో కచ్చితంగా మార్పు వస్తుంది
- రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రి కావడాన్ని వ్యతిరేకించా
- భారతదేశంతో తన బంధం ఎలా బలపడిందో వివరించా
- కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ

2

## రేవంత్ రెడ్డి అసమర్థపాలనవల్లే రాష్ట్రంలో కరువు

- సాగునీటి కొరత, విద్యుత్ సమస్యలు, యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు
- అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలం
- గోదావరి, కృష్ణా నదుల్లో నీటిని సద్వినియోగం చేసుకోకుండా వృథాగా సముద్రంలోకి వదిలేస్తున్నారు
- కాళేశ్వరం పంపులు ఆన్ చేస్తే ప్రాజెక్టుపై ఇంతకాలం చేసిన ఆరోపణలు తప్పని తేలిపోతాయి..ఆ భయంతోనే బటన్ నొక్కడం లేదు
- ఈ నీటిని వినియోగించుకుని ఉంటే కోటి ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉండేది
- కేసీఆర్ తిరిగి వస్తేనే తెలంగాణ మళ్లీ గట్టెక్కుతుంది : కేటీఆర్



2